సాక్షి
పశ్చిమగోదావరి

శుక్రవారం । 6 । అక్టోబర్ । 2023



సుపారీ గ్యాంగ్ అరెస్టు

ఏలూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారి కిడ్నాప్ కేసులో ఇద్దరిని అరెస్టు చేశారు. సుపారీ గ్యాంగ్‌లో మరో నలుగురిని పట్టుకునేందుకు గాలిస్తున్నారు. 8లో ▸



ఆదర్శంగా విద్యారంగం

దేశం మొత్తం ఏపీ విద్యారంగం వైపు చూస్తోందని మంత్రి కారుమూరి అన్నారు. తణుకు నియోజకవర్గ పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయుల్ని సన్మానించారు. 8లో ▸



రేషన్ బియ్యం పట్టివేత

భీమడోలు మండలం సూరప్పగూడెం వద్ద అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు బుధవారం రాత్రి దాడి చేసి పట్టుకున్నారు. 8లో ▸

బడికి ప్రయాణం.. ఉచితం

- ఏలూరు జిల్లాలో 12,000 మంది విద్యార్థులు పాసులు
- పశ్చిమలో 11,703 మందికి పాసులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): చదువు భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అనేక రకాలుగా సహకారం అందిస్తోంది. ప్రతీ విద్యార్థికి యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, బూట్లు, స్కూల్ బ్యాగులు వంటి అవసరాలు తీరుస్తూ జగనన్న విద్యాకానుక పేరిట అందచేస్తోంది. రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని జగనన్న గోరుముద్ద పేరిట అమలు చేస్తోంది. విద్యార్థులకు పోషకాహారం నిమిత్తం రాగి జావ పంపిణీ చేస్తోంది. మన బడి నాడు-నేడు పేరిట పాఠశాలలకు అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తోంది. తమ నివాసాలకు సుదూరంగా ఉండే ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయాన్ని కూడా కల్పిస్తోంది.

బాలికలకు బస్సు పాస్ పూర్తిగా ఉచితం

ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చదివే బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకూ చదివే బాలురకు కూడా పూర్తి ఉచితంగా బస్ పాసులు మంజూరు చేస్తోంది. పాఠశాలలకు వెళ్ళే సమయాల్లో వివిధ రూట్లలో షెడ్యూల్ బస్సులు లేని పక్షంలో వారి కోసం ప్రత్యేకంగా బడి బస్సు పేరిట సర్వీసులు నడుపుతున్నారు. పాసులు ఉన్న ప్రతి విద్యార్థి ఈ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తూ విద్యార్థులను సమయానికి పాఠశాలలకు తీసుకెళ్తున్నారు. 7వ తరగతి నుంచి పై తరగతులు చదివే బాలురకు, ఉన్నత చదువులు చదివే బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ రాయితీతో కూడిన పాసులను మంజూరు చేస్తున్నారు.



ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో 23,683 ఉచిత పాసులు

ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 7 ఆర్టీసీ డిపోల పరిధిలో వివిధ రూట్లలో తిరుగుతున్న బస్సుల్లో ఉచిత ప్రయాణం నిమిత్తం 23,683 మంది విద్యార్థులకు ఉచితంగా పాసులను మంజూరు చేశారు. వీరు ఆయా డిపోల పరిధిలోని వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి తాము చదివే పాఠశాలలకు చేరుకోవడానికి 20 కిలోమీటర్ల వరకూ ఉచితంగా ప్రయాణించవచ్చు. దీని కోసం విద్యార్థి ఫొటోతో పాటు పాఠశాల యాజమాన్యం నుంచి ధృవీకరణ పత్రాలను ఇప్పటికే విద్యార్థులు ఆర్టీసీ అధికారులకు సమర్పించారు. రాయితీతో కూడిన పాసులను మరో 30,913 మంది విద్యార్థులకు మంజూరు చేశారు. ఈ పాసులపై విద్యార్థులు తాము నివసించే ప్రాంతం నుంచి 50 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. విద్యార్థి ఏ రూట్‌లో తిరిగేదీ ముందుగా ఆర్టీసీ అధికారులకు తెలిపి పాసుల్లో ఆ రూట్‌ను నమోదు చేయించుకోవాలి

సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఉచితంగా అందచేస్తున్న బస్ పాసులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. విద్యార్థులంతా క్రమశిక్షణతో తమ పాఠశాలలకు చేరుకుని అంకితభావంతో చదివి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి. ఉచిత ప్రయాణ సౌకర్యం పొందే ప్రతీ విద్యార్థి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా తమకు కల్పించిన సౌకర్యానికి సార్థకత చేకూర్చాలి.

– ఎన్‌వీఆర్ వరప్రసాద్, ఏలూరు జిల్లా ప్రజా రవాణా అధికారి

డిపోల వారీగా పాసుల మంజూరు ఇలా..

డిపో	ఉచిత పాసులు	రాయితీ పాసులు
ఏలూరు	6,093	4,500
జంగారెడ్డిగూడెం	3,007	1,040
నూజివీడు	2,900	2,200
భీమవరం	6,056	9,357
నరసాపురం	2,239	4,971
తాడేపల్లిగూడెం	2,142	5,082
తణుకు	1,266	3,763
మొత్తం 7 డిపోలు	23,703	30,913

దాతల సహకారంతో..

విద్యార్థులకు ప్రభుత్వం ఆర్టీసీ ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించగా పాసుల ప్రింటింగ్, లామినేషన్ తదితర ఖర్చుల కోసం విద్యార్థులు రూ.57 చెల్లించాల్సి వస్తోంది. విద్యార్థులకు ఇది కూడా భారం కాకూడదనే లక్ష్యంతో ఆర్టీసీ అధికారులు దాతల సహకారం తీసుకుంటున్నారు. కొంత మంది దాతలను సంప్రదించి వారికి పాసులకు అయ్యే మొత్తాన్ని దాతలు చెల్లించేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఏలూరు ఆర్టీసీ డిపో పరిధిలో చందన బ్రదర్స్ సంస్థ 4 వేల మంది విద్యార్థుల కోసం రూ.2.28 లక్షలు ఆర్టీసీ అధికారులకు చెల్లించింది. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ 1000 మంది విద్యార్థులకు రూ.57 వేలు, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి మరో 1000 మంది విద్యార్థుల కోసం రూ. 57 వేలు చెల్లించారు. వారి సహకారంతో 5 వేల మంది విద్యార్థులకు ఏడాది వరకూ పనికొచ్చే విధంగా పాసులను అందచేశారు.

వైఎస్సార్ కుటుంబానికి రుణపడి ఉన్నా

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



సాక్షి, భీమవరం: తన మీద నమ్మకంతో శాసనసభ విప్ పదవిని కేటాయించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ కుటుంబానికి రుణపడి ఉన్నానని చెప్పారు. తనకు మూడుసార్లు అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం కల్పించారని, 2019 ఎన్నికల్లో ఒక సెలబ్రిటీ పోటీ చేసినప్పటికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి , భీమవరం నియోజవర్గ పార్టీ శ్రేణులు, ప్రజల అండదండలతో ఎమ్మెల్యేగా గెలిచామన్నారు. పవన్ కల్యాణ్‌పై గెలిచినందుకు తనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీలో తగిన గుర్తింపు ఉండాలని నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరితపించారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గుర్తు చేశారు. నేడు భీమవరం నియోజవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తల, ప్రజల మనోభావాలను గౌరవించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తనకు ప్రభుత్వ విప్ పదవి ఇచ్చారన్నారు. నూతనంగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లాకు భీమవరం కేంద్రం కావాలనే సంకల్పంతో మంత్రి పదవిని సైతం వదులుకున్నానని చెప్పారు. నూతనంగా ఏర్పడిన జిల్లా అభివృద్ధితో పాటుగా, భీమవరం నియోజకవర్గాన్ని కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణ రెడ్డి, మిథున్ రెడ్డి, మాజీ మంత్రి పేర్ని నానికి, తనకు పదవి రావడానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

న్యూస్‌రీల్

ఆర్టీసీ కొత్త బస్సులు ప్రారంభం



ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి, చిత్రంలో ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి చరిత్ర సృష్టించారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసి రత్నరాజు సమకూర్చిన రెండు ఆర్టీసీ నూతన అద్దె బస్సులను గురువారం మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే కాకుండా ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నారని స్పష్టం చేశారు. గతం కంటే ఆర్టీసీ సౌకర్యాలను సైతం మెరుగుపరచినట్లు చెప్పారు. ఆర్టీసీ బస్సులకు జెండా ఊపి ప్రారంభించడంతోపాటు బస్సులో ప్రయాణం చేశారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎస్ఎస్ రెడ్డి (అబ్బు), పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం తనిఖీ



బల్లిపాడులో వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి మాట్లాడుతున్న కలెక్టర్ పి ప్రశాంతి

పాలకొల్లు అర్బన్: మీరు ఏ అనారోగ్య సమస్యతో వైద్య శిబిరానికి వచ్చారు... ఇంతకు ముందు మీ ఇంటికి ఆరోగ్య సిబ్బంది వచ్చి చెప్పారా... లేక మీ అంతట మీరే వచ్చారా అని కలెక్టర్ పి.ప్రశాంతి రోగులను ప్రశ్నించారు. పాలకొల్లు మండలం బల్లిపాడులో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో జీవించాలనే ఆలోచనతో సీఎం జగన్ ఈ ఆరోగ్య సురక్షా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు సిఫార్సు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి మహేశ్వరరావు, సర్పంచ్ ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా



పండిత విల్లూరులో పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

పోడూరు: పేద ప్రజల ఆరోగ్యానికి 'జగనన్న ఆరోగ్య సురక్ష' భరోసా అని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పండితవిల్లూరులో గురువారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉంచే లక్ష్యంతో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గ్రామాల్లో జరిగే సురక్ష సర్వేలో వైద్యసేవలు అవసరమైన వారిని గుర్తించి సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. శిబిరంలో హాజరైన రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సేవలు అందించాలన్నారు. శిబిరంలో రోగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను, మందులను ఆయన పరిశీలించారు. నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ ఇళ్ల లక్ష్మీచంద్రిక, ఎంపీటీసీ ఇందుకూరి సూర్యాకాంతం పాల్గొన్నారు.

నేడు గూడెంలో జగనన్నకు చెబుదాం

తాడేపల్లిగూడెం: పట్టణంలోని శ్రీ బలుసులమ్మ కల్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం ఉదయం పది గంటలకు ఏర్పాటుచేసినట్లు సమాచార శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ పి.ప్రశాంతి హాజరవుతారు.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



అత్తిలి మండలం పాలిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి మండలం పాలి గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో మంత్రి కారుమూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, వారికి రూపాయి ఆర్థిక భారం లేకుండా వైద్యనిపుణులతో ఉచిత వైద్యసేవలు అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి, వారికి ఉచితంగా వైద్యం అందించడంతో పాటు సలహాలు, సూచనలు కూడా ఇస్తారన్నారు. ప్రజల యోగక్షేమాలు, ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించే వ్యక్తి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే సీఎం జగన్ ధ్యేయమని చెప్పారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు అనుసంధానంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 7 రకాల వైద్యపరీక్షలు చేసి, వ్యాధిని గుర్తించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. క్యాంపులలో నిర్ధారణ కాని వ్యాధులను గుర్తించి ఆరోగ్యశ్రీ ద్వారా ఆసుపత్రులకు రిఫర్ చేస్తారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడిపై ప్రతిపక్ష పార్టీలు బురదజల్లడమే పనిగా పెట్టుకున్నాయని ఎద్దేవా చేసారు. ప్రజల డబ్బును అక్రమంగా దోచుకుతిన్నాడు కాబట్టే చంద్రబాబు జైలుపాలయ్యాడని పేర్కొన్నారు.

బాధ్యతగా నిర్వహించాలి

ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో వైద్య సేవలు అందించి ఆరోగ్యకర సమాజానికి కృషిచేస్తుందన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది ఎంతో బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంటింటికి వలంటీర్లు, ఏఎన్ఎంల ఆరోగ్య సర్వే ప్రకారం రోగులను గుర్తించి, ఏఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. శిబిరానికి వచ్చే రోగులకు చికిత్సతోపాటు మనోధైర్యాన్ని నింపాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 304 మందికి వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ కేతా గౌరీ పార్వతి, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జడ్పీటీసీ అడ్డాల జానకి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కూనపరెడ్డిజయరాజు, ఆకుల పండుస్వామి, సర్పంచ్‌ల ఛాంబర్ మండల అధ్యక్షుడు శింగంశెట్టి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దాల శ్రీనివాస్, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కేతా రఘురాం, రంభ సూరిబాబు, కంకటాల సతీష్, నల్లమిల్లి బాలాజీరెడ్డి, బలిజేపల్లి భాస్కరరావు, నత్తి రాజశేఖరరెడ్డి, కొవ్వూరి హనుమంతరెడ్డి, డాక్టర్ కె నాగరాజు, డాక్టర్ చాముండేశ్వరి, డాక్టర్ కిరణ్, తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, ఎంపీడీవో ఎండీ అమీలుజమా, సెక్రటరీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పవన్ ఎదగకుండా చంద్రబాబు కుట్రలు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం మండలం మాధవరంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: పవన్ కల్యాణ్ ఎదగకుండా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కుట్రలు చేస్తున్నాడని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని మాధవరం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు ఒక పక్క పవన్‌కు మద్దతిస్తూనే మరో పక్క అన్‌పాపులర్ చేస్తున్నాడని డిప్యూటీ సీఎం కొట్టు చెప్పారు. ఏనాడైనా పవన్‌కు ప్యాకేజీ ఇవ్వలేదని స్టేట్‌మెంట్ ఇచ్చాడా? అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని జనసేన నాయకులు తెలుసుకోవడం లేదన్నారు. 2019లో జగన్‌కు ఎలా ఓటేసారో అదే విధంగా 2014లో చంద్రబాబుకు ప్రజలు ఓటేశారన్నారు. నాడు ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత నాది అని చెప్పి పవన్ చంద్రబాబుకు ఓట్లు వేయించాడన్నారు. పదవి చేపట్టిన చంద్రబాబు ఐదేళ్ళ పాటు ప్రజల్ని ముప్పుతిప్పలు పెట్టాడన్నారు. నాడు చంద్రబాబు చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, ఆ కారణంగానే జైలుపాలయ్యాడన్నారు. ఇంత జరుగుతున్నా పవన్ సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం లేదన్నారు. జగన్‌ను గద్దె దించడం.. చంద్రబాబును సీఎంను చేయడానికి శపథం పట్టాడని ఎద్దేవా చేశారు. పవన్ మాట్లాడే భాషను కూడా ప్రజలు గమనించాలన్నారు. చంద్రబాబు వస్తే దోచుకోవచ్చని కొందరు టీడీపీ నాయకులు నేటికీ జెండాలు మోస్తున్నారన్నారు. జగనన్న సురక్ష ద్వారా అందరికీ ధృవపత్రాలు ఉచితంగా అందించారన్నారు. నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబును ప్రజలు అసహ్యించుకుంటున్న తరుణంలో రాజకీయంగా ఎదగాలని ఏ రాజకీయ పార్టీ అయినా భావిస్తుందన్నారు. పవన్ చంద్రబాబు పాదాలపై పడడంతో ఆయన వెనుక తిరిగి కోట్లు ఖర్చు పెట్టిన వారంతా తలలు బాదుకుంటున్నారన్నారు. సీఎం జగన్ తనకిచ్చిన డిప్యూటీ సీఎం పదవి కాపులకిచ్చిన గౌరవమన్నారు.

పకడ్బందీగా ఓటర్ల జాబితా

భీమవరం (ప్రకాశంచౌక్): నిబంధనల మేరకు లేని ఓట్లను పక్కాగా పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఎన్నికల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో నియోజకవర్గాల ఎన్నికల ప్రత్యేక అధికారులతో సమావేశమయ్యారు. ఒకే ఇంట్లో పది ఓటర్ల కంటే ఎక్కువగా ఉండడం, వంద సంవత్సరాల దాటిన వ్యక్తులు, జీరో డోర్ నెంబర్‌తో వున్న జంక్ ఓటర్ల జాబితాలను పక్కాగా పునః పరిశీలన చేయాలని ఎన్నికల ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2,914 గృహాలకు సంబంధించి 38,006 జాబితాను తనిఖీ చేయాల్సి ఉండగా, వాటిలో ఇప్పటికే 10,258 ఓటర్లకు సంబంధించి ఫామ్ 7, 8 తీసుకున్నామన్నారు.

ఆరోగ్య సురక్ష సక్సెస్

- పశ్చిమలో ఇంతవరకు 86 వైద్య క్యాంపులు
- 20,694 మందికి సేవలు
- 410 మందికి ఆరోగ్య శ్రీ సిఫార్సు



వీరవాసరం మండలం ఉత్తరపాలెంలో చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యురాలు

భీమవరం(ప్రకాశం చౌక్): పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవతంగా కొనసాగుతుంది. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపులకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇంటింటి సర్వే చేసి స్థానికంగానే వైద్య సేవలు అందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంతవరకు 86 క్యాంపులు, 20,494 వైద్య సేవలు

ఈ నెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఇంతవరకు 86 క్యాంపులు నిర్వహించారు. ఈ క్యాంపుల్లో మొత్తం 20,494 మందికి వైద్య సేవలు అందించారు. వారిలో 410 మందికి మెరుగైన వైద్యం అవసరమని గుర్తించి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు సిఫార్సు చేశారు. 20,284 మంది వివిధ విభాగాల స్పెషలిస్ట్ వైద్యుల వద్ద సేవలు పొందారు. 18,898 మందికి మందులు అందించారు.

క్యాంపులో వైద్య సేవలు ఇలా: స్థానికంగా ఏర్పాటు చేసే వైద్య క్యాంపుల్లో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, స్థానిక పీహెచ్‌సీ వైద్యులు సేవలు అందిస్తున్నారు. ఆర్థోపెడిక్, కంటి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్, పిల్లల వైద్యుల విభాగాలు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు. క్యాంపులో 14 రకాల పరీక్షలు, 120 రకాల మందులు ఉచితంగా అందిస్తారు. అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా క్యాంపుల్లో స్పెషలిస్టు వైద్యులు పనిచేస్తారు. వారితో పాటు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు 68 మంది వైద్య సేవలు అందిస్తున్నారు. మొత్తం 161 మంది వైద్యులు సేవలు అందిస్తున్నారు. వారిలో 93 మంది స్పెషలిస్టులు ఉన్నారు.

1,51,881 కుటుంబాలకుకు సర్వే పూర్తి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఈ నెల 16 నుంచి సర్వే చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,51,881 కుటుంబాలకు సర్వే పూర్తి చేశారు. ఈ సర్వేలో 1,10,881 మందికి పరీక్షలు పూర్తి చేశారు. ముందుగా వలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలోని ఇళ్లకు వెళ్లి ఏఎన్ఎంలు ఇళ్ల సందర్శించే షెడ్యూల్ తెలియజేస్తారు. ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్నారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సమస్యల వివరాలను కేస్ షీట్‌లో నమోదు చేస్తున్నారు.

స్థానికంగానే వైద్య సేవలు



నేను భీమవరంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపులో వైద్య సేవలు పొందాను. ముందుగానే వలంటీర్లు, ఏఎన్ఎంలు ఇంటికి వచ్చి ఆరోగ్య సమస్యలపై వివరాలు తీసుకున్నారు. అనంతరం స్థానికంగా నిర్వహించిన వైద్య క్యాంపునకు వచ్చి స్పెషలిస్టు వైద్యులతో వైద్యం పొందాను. ఉచితంగా పరీక్షలు, మందులు అందించారు.

– కె.రాజేశ్వరి 17వ వార్డు భీమవరం

ఆరోగ్య ఆసుపత్రికి సిఫార్సు చేశారు



మా గ్రామంలో జగన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. క్యాంపులు ఏర్పాటు చేసి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఆదిలోనే వైద్యం అందించి వ్యాధులను నయం చేసే విధానం బాగుంది.

– బి.మహికుమారి, బల్లిపాడు

తాడేపల్లిగూడెంలో డీఎస్పీపై దౌర్జన్యం

ఆరిమిల్లితో సహా 20 మందిపై కేసు నమోదు

తాడేపల్లిగూడెం: పోలీసుల నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పటికీ, ఎలాంటి అనుమతులు లేకుండా టీడీపీ శ్రేణులు ఈ నెల 1న తాడేపల్లిగూడెంలో నిర్వహించిన పాదయాత్ర గందరగోళంగా మారింది. యాత్రను పర్యవేక్షిస్తున్న నర్సాపురం డీఎస్పీ, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ ఇన్‌చార్జి కే.మనోహరాచారిని గాయపరిచారని డీఎస్పీ ఫిర్యాదుతో కేసును తాడేపల్లిగూడెం టౌన్ పోలీసులు నమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ మంత్రి కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, గన్ని వీరాంజనేయులు, మాజీ ఎంపీ మాగంటి బాబు, టీడీపీ నాయకులు వలవల బాబ్జి, గంటా మురళీతో పాటు మరి కొంతమందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గూడెంలో సెక్షన్ 30 యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ టీడీపీ శ్రేణులు మహాపాదయాత్ర పేరుతో హడావుడి చేశారు. అడ్డుకోవడానికి యత్నించిన పోలీసులతో వాగ్వివాదానికి దిగగా.. తోపులాటలో డీఎస్పీకి గాయమైంది. ఆయన రాతపూర్వక ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. డీఎస్పీ ఎడమ కాలు మడిమ వద్ద గాయమైంది. ఆరిమిల్లి రాధాకృష్ణను ఎ1గా చేర్చారు. అతను గత మూడు రోజుల నుంచి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు అందుబాటులో లేనట్లు సమాచారం.

క్లుప్తంగా

శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.81 కోట్లు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయ హుండీలను గురువారం లెక్కించారు. గడచిన 24 రోజులకు గాను దేవస్థానానికి నగదు రూపేణా రూ.1,81,71,372 ఆదాయం లభించినట్టు ఈఓ వేండ్ర త్రినాథరావు చెప్పారు. కానుకల రూపంలో 475 గ్రాముల బంగారం, 6.014 కేజీల వెండితో పాటు అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. రద్దు అయిన పాత రూ.1,000, రూ.500 నోట్ల ద్వారా రూ.19 వేలు లభించినట్టు చెప్పారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం కేసులో మరో ముగ్గురి అరెస్ట్

సాక్షి, భీమవరం: టీడీపీ నేత నారా లోకేశ్ యువగళం పాదయాత్ర సందర్భంగా నమోదైన కేసులో మరో ముగ్గురిని భీమవరం వన్ టౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సెప్టెంబర్ 5న గునుపూడి వంతెన సమీపంలో ఘర్షణ జరిగింది. ఆ సమయంలో కొందరిపై కేసులు నమోదు చేసి అదేరోజు 39 మందిని అరెస్ట్ చేసి భీమవరం న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు. వీరిని రాజమహేంద్రవరం కారాగారానికి తరలించారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కూరపాటి రంగా ప్రసాద్, అనంతపురం జిల్లా పెద ఒడుగూరు మండలం లక్ష్మీపల్లికి చెందిన ఎదుట్ల త్రివిక్రమరెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తికి చెందిన మందల యశ్వంత్‌పై నిడమర్రు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి తణుకు కారాగారానికి సెప్టెంబర్ 6న పంపించారు. ఈ ముగ్గురు గురువారం తణుకు జైలు నుంచి విడుదలయ్యారు. కాగా భీమవరంలో నమోదైన కేసులో భీమవరం వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి సెకెండ్ ఏజేఎఫ్‌సీఎం న్యాయస్థానంలో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని భీమవరం వన్‌టౌన్ ఇన్‌చార్జి సీఐ జి.శ్రీనివాస్ వివరించారు.

11న ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక పోటీలు

జంగారెడ్డిగూడెం: ఉమ్మడి పశ్చిమగోదావరి పరిధిలో ఈ నెల 11న స్కూల్ గేమ్స్ అండర్-14, -17 విభాగాల్లో ఫుట్‌బాల్, సెపక్‌తక్రా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ డీబీ రాజేంద్రప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరపల్లి హైస్కూల్‌లో బాలబాలికల ఫుట్‌బాల్, దొమ్మేరు జెడ్పీ హైస్కూల్‌లో సెపక్‌తక్రా ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. అండర్-14 విభాగంలో పాల్గొనే వారు 2010 జనవరి ఒకటో తేదీ తరువాత, అండర్-17లో పాల్గొనే వారు 2007 జనవరి ఒకటో తేదీ తరువాత పుట్టిన వారై ఉండాలన్నారు. ఎంపికలకు వచ్చే వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థుల ఎంట్రీ ఫాం, మిడ్ డే మీల్ ఎక్విటెన్స్, ఇంటర్ విద్యార్థులు టెన్త్ మార్కుల జాబితాపై కళాశాల ప్రిన్సిపాల్ సంతకంతో హాజరుకావాలన్నారు.

కొలిక్కి వచ్చిన సుపారీ గ్యాంగ్ కేసు

- వినయ్‌రెడ్డి, సత్యనారాయణరాజు అరెస్ట్
- మరో నలుగురి కోసం ముమ్మర గాలింపు
- ఏలూరు టూటౌన్ సీఐ పి.చంద్రశేఖర్ వెల్లడి


ఏలూరు టూటౌన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్

ఏలూరు టౌన్ : ఏలూరులో సంచలనం రేకెత్తించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కిడ్నాప్, తుపాకులతో బెదిరించిన కేసులో కీలకమైన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఏలూరు టూటౌన్ సీఐ పి.చంద్రశేఖర్ చెప్పారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. సుపారీ గ్యాంగ్‌లో కీలకమైన నాగరాజు రఘువర్మ, మరో ముగ్గురి నిందితులను పట్టుకునేందుకు రెండు బృందాలతో గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు. గుంటూరు జిల్లాకు చెందిన అన్నే కాంతారావు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. భీమవరానికి చెందిన దాట్ల బాల వెంకట సత్యనారాయణరాజు హైదరాబాద్ మాదాపూర్‌లో స్థిరనివాసం ఉంటున్నాడు. వీరిద్దరికీ పరిచయం ఉంది. ఈ క్రమంలో తన బ్యాంకు అకౌంట్ ఫ్రీజ్ అయ్యిందని రూ.5 కోట్లు ఖాతాలో ఉన్నాయని, అవి రిలీజ్ కావాలంటే డబ్బులు అవసరం అవుతాయని కాంతారావుకు సత్యనారాయణరాజు చెప్పగా, 2017 నుంచి 2019 మధ్యకాలంలో పలు దఫాలుగా మొత్తం రూ.50 లక్షలను కాంతారావు ఇచ్చాడు. అయితే ఈ డబ్బులు తిరిగి ఇవ్వాలని కాంతారావు కోరగా, ఇద్దరి మధ్య వివాదం ఏర్పడింది. సెప్టెంబర్ 19న సీబీఐ కేసు నిమిత్తం బెంగుళూరు కోర్టుకు వెళ్లిన సత్యనారాయణరాజును బాధితుడు కాంతారావు అక్కడకు వెళ్లి నిలదీశాడు. అదే సమయంలో పక్కనే ఉన్న వినయ్‌రెడ్డి జోక్యం చేసుకుని తాను గొడవ సెటిల్ చేస్తానని, కొద్దిగా సమయం ఇవ్వాలని కాంతారావుకు చెప్పాడు. సెప్టెంబర్ 27న ఏలూరులోని ఓ హోటల్‌కు రావాలని కాంతారావుకు ఫోన్ చేసి చెప్పారు. కాంతారావు హోటల్‌కు వెళ్లగా అక్కడ గదిలో అతనిని నిర్బంధించి తెలంగాణ పోలీసులమంటూ తీవ్రంగా కొట్టారు. అనంతరం ఒక కారులో జంగారెడ్డిగూడెం రోడ్డులో జాతీయ రహదారి సమీపంలో తుప్పల్లోకి తీసుకువెళ్లి ముగ్గురు వ్యక్తులు కాంతారావుకు తుపాకులు చూపుతూ చంపేస్తామని బెదిరించారు. డబ్బులు అడిగితే చంపుతామని హెచ్చరించారు. కాంతారావును మళ్లీ హోటల్ వద్దకు తీసుకువచ్చి సత్యనారాయణ రాజుకు అప్పగించి వెళ్లారు.

దర్యాప్తు చేసిన పోలీసులు

దీంతో బాధితుడు కాంతారావు ఏలూరు టూటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. ఎస్పీ మేరీ ప్రశాంతి పర్యవేక్షణలో ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో టూటౌన్ సీఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో నాలుగు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఏలూరు జాతీయ రహదారి వంగూరు బ్రిడ్జి వద్ద కారులో ప్రయాణిస్తున్న ప్రధాన నిందితులైన దాట్ల సత్యనారాయణరాజు, వినయ్‌రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారు, రెండు సెల్‌ఫోన్లను సీజ్ చేశారు.

ముండూరులో 41 ఎకరాల పొలం

సత్యనారాయణరాజు హైదరాబాద్‌లో ఉంటూ కంపెనీలకు స్టాండ్‌బై లెటర్ క్రెడిట్ విధానంలో పెద్ద మొత్తంలో 2 శాతం కమిషన్‌పై డబ్బులు ఇస్తూ ఉంటాడు. ఇతనికి పెదవేగి మండలం ముండూరులో 41 ఎకరాల పొలం ఉందని చెబుతున్నారు. దుబాయ్‌లోని నూర్ బ్యాంక్‌లో డబ్బు ఫ్రీజ్ కావటంతో వాటిని రిలీజ్ చేయించుకునేందుకు కాంతారావు వద్ద రూ.50 లక్షలు తీసుకున్నట్లు చెబుతున్నారు. బ్యాంక్ నుంచి రూ.5 కోట్లు రిలీజ్ అయితే వాటిలో రూ.2 కోట్లు ఇస్తానని కాంతారావును నమ్మించాడని అంటున్నారు. ఇదిలా ఉండగా, గతంలో ముండూరులోని సత్యనారాయణరాజు పొలంలోని 5 ఎకరాలు అక్రమించేందుకు కాంతారావు వర్గం ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.

సుపారీ గ్యాంగ్‌లో మహామోసగాడు

బాధితుడు కాంతారావు డబ్బు కోసం ఒత్తిడి పెంచటంతో హైదరాబాద్‌లోని సరిపల్లి శివభాస్కర్ అలియాస్ శర్మ అనే అతని ద్వారా సుపారీ గ్యాంగ్‌ను మాట్లాడుకుని, అతనికి సత్యనారాయణ రాజు రూ.2.50 లక్షలు అడ్వాన్స్ ఇచ్చాడు. ఇక సుపారీ గ్యాంగ్‌లో పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాలకు చెందిన నాగరాజు రఘువర్మ అలియాస్ విజయ్, సంజయ్, శివ, కార్తికేయ, రఘువర్మ అలియాస్ మేజర్ కార్తీక్, ధీరజ్, రణవీర్, ఇలా అనేక పేర్లతో తిరుగుతూ మోసాలకు పాల్పడుతూ ఉంటాడు. గతంలో ఆర్మీ ఆఫీసర్ అంటూ నమ్మించి పలువురిని మోసగించిన కేసులో రఘువర్మపై పోడూరులో కేసు కూడా ఉంది. నాలుగు నెలల క్రితం హైదరాబాద్ మాదాపూర్‌లో ఐపీఎస్ అధికారిని అంటూ మోసం చేసిన కేసులోనూ ఇతను నిందితుడు. అలాగే ఇతనిపై జార్ఖండ్ రాష్ట్రంలోనూ చీటింగ్ కేసులు ఉన్నట్లు పోలీస్ రికార్డులు చెబుతున్నాయి. ప్రస్తుతం పోలీసులు రఘువర్మతోపాటు ఇదే గ్యాంగ్‌లోని మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నారు.

టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీలో చేరిక


పాలకోడేరులో టీడీపీ నాయకుడు కొత్తపల్లి కృష్ణంరాజుకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పీవీఎల్

పాలకోడేరు: పాలకోడేరు టీడీపీ నాయకుడు కొత్తపల్లి కృష్ణంరాజుతో పాటు మరికొందరు ఆ పార్టీ కార్యకర్తలు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. పాలకోడేరు సచివాలయం-2 పరిధిలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పీవీఎల్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉండి ఏఎంసీ చైర్మన్ బి.వెంకటేశ్వరరావు, ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి తదితరులు పాల్గొన్నారు.

పనుల బిల్లులు సకాలంలో చెల్లించాలి


దెందులూరు నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్

ఏలూరు (మెట్రో): ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే బిల్లులు సకాలంలో చెల్లించేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సహకరించాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. స్థానిక జెడ్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అధ్యక్షతన దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలను నాణ్యతతో నిర్మించాలన్నారు. కాంక్రీట్ పనుల నిర్వహణను ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు అప్పగించకుండా డీఈలు పర్యవేక్షించాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు విధుల నిర్వహణపై మరింత అవగాహన కల్పించేందుకు వారికి శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు చైర్‌పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గంటా ప్రసాదరావు, దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆళ్ల సతీష్ చౌదరి, నియోజకవర్గంలోని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, పంచాయతీరాజ్ ఎస్ఈ కేదారేశ్వరరావు, ఈఈ రమణమూర్తి, ఎంపీడీఓలు, ఇతర శాఖల అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఏపీ విద్యారంగం

- నాలుగేళ్లలో జాతీయ స్థాయిలో 15వ స్థానం నుంచి మూడో స్థానానికి చేరిక
- తణుకులో ఉపాధ్యాయ దినోత్సవ సభలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- తణుకు నియోజకవర్గ పరిధిలో 76 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం


తణుకులో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, వంక రవీంద్రనాథ్

తణుకు టౌన్ : రాష్ట్రంలో విద్యారంగంలో అమలు చేస్తున్న సంస్కరణలపై దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ గురుపూజోత్సవం సందర్భంగా తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో డీఈఓ ఆర్.వెంకట రమణ అధ్యక్షతన గురువారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల కారణంగా రాష్ట్ర జీడీపీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జాతీయ స్థాయిలోని నీతి అయోగ్ సంస్థ ప్రకటించిందన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి రూ.67 వేల కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు, ఫర్నిచర్‌లతో పాటు జగనన్న గోరు ముద్ద పథకంలో పోషకాహారం అందిస్తున్నారని చెప్పారు. ఈ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో అమలు చేస్తున్నాయన్నారు. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల కారణంగా విద్యా రంగం గతంలో జాతీయ స్థాయిలో 15 స్థానంలో ఉండగా, ప్రస్తుతం 3వ స్థానానికి చేరిందన్నారు. పేదరికంలో గతంలో 11.10 శాతం నుంచి ఇప్పుడు 6 శాతానికి తగ్గిందన్నారు. పోషకాహారం లభ్యత పొందని వారు గతంలో 22 శాతం ఉండగా ఇప్పుడు 6 శాతానికి తగ్గిందని కారుమూరి చెప్పారు. అనంతరం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని తణుకు నియోజకవర్గంలోని 76 మంది ఉపాధ్యాయులను సత్కరించారు.

మెరుగైన పీఆర్సీ ఇస్తాం

రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి చెప్పారు. ఎప్పటి నుంచో అపరిష్కృతంగా వున్న 98 డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. పెండింగ్‌లో వున్న జీతాల సమస్యను పరిష్కరించామన్నారు. ఉభయ గోదావరి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా రాష్ట్రంలో విద్యాబోధన జరిగేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచనలను, సృజనాత్మక శక్తులను పెంపొందించేలా విద్యాబోధన జరగాలని కోరారు. అనంతరం య దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని 76 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, జెడ్పీటీసీ సభ్యులు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, ఎంపీపీ రుద్ర ధనరాజు, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, జిల్లా వైఎస్సార్ టీఎఫ్ అధ్యక్షుడు ఎం.సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఆర్‌వీవీఎం శ్రీనివాస్, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మంగెన సూర్య, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభ్యుదయ రైతులకు సత్కారం


మార్టేరులో అభ్యుదయ రైతులను సత్కరించిన దృశ్యం

పెనుమంట్ర: రైతులు తమ విత్తనాలను తామే పండించడం ద్వారా నాణ్యమైన విత్తనాలను పొందవచ్చని మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.భరత్‌లక్ష్మి అన్నారు. గురువారం సంస్థలో నిర్వహించిన రబీ విత్తన దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మార్టేరు పరిశోధనా స్థానం విడుదల చేసిన ఎంటీయూ 1318, ఎంటీయూ 1271 రకాల వంగడాలు రైతుల మన్ననలు పొంది రాష్ట్రంలో అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు కొద్దిమొత్తంలో మూల విత్తనాలను సరఫరా చేస్తామన్నారు. పలువురు అభ్యుదయ రైతులను సత్కరించారు. శాస్త్రవేత్తలు ఎ.ఆనందకుమార్, సీహెచ్ శ్రీనివాస్, భువనేశ్వరి, అభ్యుదయ రైతులు నెక్కంటి సుబ్బారావు, బి.హరనాథరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

అమలాపురం వెళ్లి పింఛను అందజేత


పింఛను అందజేస్తున్న దృశ్యం

గణపవరం: అమలాపురంలో ఆస్పత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడికి పింఛను సొమ్ము అందజేసిన జల్లి కాకినాడ సర్పంచ్, వలంటీర్ కిమిడి నాగదుర్గారావును పలువురు అభినందించారు. జల్లి కాకినాడకు చెందిన బీర విజయప్రతాప్‌కుమార్ అనే వృద్ధుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నెల ఒకటో తేదీన గ్రామంలో సామాజిక పింఛన్లు అందజేస్తున్న వలంటీర్‌కు ప్రతాప్‌కుమార్ గ్రామంలో లేరన్న విషయాన్ని సర్పంచ్ నాగరాజు తెలియజేశాడు. దీంతో సర్పంచ్ వలంటీర్‌తో కలిసి అమలాపురం వెళ్లి ప్రతాప్‌కుమార్‌కు పింఛను సొమ్ము అందజేశారు. అత్యవసర వైద్యం పొందుతున్న ప్రతాప్‌కుమార్‌కు ఈ సొమ్ము ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతోనే ఆస్పత్రికి వెళ్లి సొమ్ము అందచేసినట్లు సర్పంచ్ నాగరాజు తెలిపారు.

ఉరి వేసుకుని ప్రియురాలి ఆత్మహత్య

పెంటపాడు: వివాహమైన ఓ వ్యక్తితో సహజీవనం చేస్తూ మనస్పర్ధల కారణంగా ఓ ప్రియురాలు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై ఎస్.హరికృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం వల్లేపల్లి గ్రామానికి చెందిన వీరాలక్ష్మి (32)కి సోషల్ మీడియా ద్వారా నారాయణపురానికి చెందిన వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్న జగ్గంపూడి రత్నాజీతో పరిచయమైంది. రత్నాజీ స్వగ్రామం నుంచి వచ్చి ఆరు నెలలుగా పెంటపాడు ఎస్సీ పేటలోని ఓ అద్దె ఇంట్లో లక్ష్మితో కలిసి సహజీవనం చేస్తున్నాడు. గురువారం ఇద్దరి మధ్య గొడవ రాగా, మనస్తాపానికి గురై లక్ష్మి ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న ఎస్సై ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. లక్ష్మి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

● గడపగడపకు సంక్షేమం


తాడేపల్లిగూడెం రూరల్ : మాధవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ


పాలకోడేరు : పాలకోడేరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

భీమడోలు: సూరప్పగూడెం వద్ద జాతీయ రహదారిపై లారీలో అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ అధికారులు బుధవారం రాత్రి దాడి చేసి పట్టివేశారు. వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం మండలం ప్రత్తిపాడుకు చెందిన వాహన యాజమాని ఉతా రాంబాబు ఏలూరులో 35 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను అక్రమంగా సేకరించాడు. అక్కడ నుంచి తన స్వగ్రామానికి సొంత వాహనంలో రైస్‌ను తరలించేందుకు అదే గ్రామానికి చెందిన డ్రైవర్ ఉతా కొండబాబును పురమాయించుకున్నాడు. లారీలో ఏలూరు నుంచి రైస్‌ను తరలిస్తుండగా సమాచారం అందుకున్న ఏలూరు విజిలెన్స్ సీఐ విల్సన్ సూరప్పగూడెం వద్ద తనిఖీలు నిర్వహించి లారీని పట్టుకున్నారు. లారీ, రూ.1.40 లక్షల విలువైన 35 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని భీమడోలు సీఎస్‌డీటీ ఎ.మాధవరావుకు అప్పగించారు. వాహనం యాజమాని, డ్రైవర్‌పై 6ఏ కేసుతో పాటు 7(1) క్రిమినల్ కేసు నమోదు చేశారు. బియ్యాన్ని సూరప్పగూడెంలోని రైస్ దుకాణానికి అప్పగించారు.


స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

నిల్వ ఉంచిన పీడీఎస్ రైస్ స్వాధీనం

కొయ్యలగూడెం: పరింపూడిలో ఓ వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ టి.శ్రీనివాస్ గురువారం చెప్పారు. విజిలెన్స్ ఎస్సై సీహెచ్ రంజిత్ కుమార్‌కు వచ్చిన సమాచారం మేరకు పరింపూడి పంచాయతీలోని కె.సత్యనారాయణ ఇంటిని తనిఖీ చేయగా, పది క్వింటాళ్ల బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించామన్నారు. ఈ బియ్యం విలువ సుమారు రూ.40 వేలు ఉంటుందన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లయిస్ అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీ నిర్వహించారు. నిందితుడు సత్యనారాయణపై 6(ఎ), 7(1) కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

నిధుల దుర్వినియోగంపై ఇద్దరు కార్యదర్శులకు నోటీసులు

ఏలూరు రూరల్: జాలిపూడి పంచాయతీలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఇద్దరు కార్యదర్శులకు డీపీఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ గురువారం షోకాజు నోటీసులు జారీ చేశారు. పంచాయతీ పూర్వ కార్యదర్శి కందిరీగల శ్రీను, ప్రస్తుత కార్యదర్శి ఎస్.కుమార్‌లకు నోటీసులు ఇచ్చి పది రోజుల్లోగా పూర్తి వివరాలతో హాజరుకావాలని నోటీసులో ఆదేశించారు. లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివరాలిలా ఉన్నాయి. జాలిపూడి గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామస్తుడు కోడిచుక్కల నాగేషు ఈ ఏడాది మే 5న స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈఓపీఆర్డీ సరళకుమారి దీనిపై అదే నెల 20న విచారణ చేసి డీపీఓకు నివేదిక అందజేశారు. ఇందులో 2022-2023 సంవత్సరంలో ఎస్.కుమార్ సుమారు రూ.5.59 లక్షల నిధులు దుర్వినియోగం చేసినట్టుగా గుర్తించారు. ఇందులో రూ 4.90 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కాగా, మరో రూ.68 వేలు పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేసినవిగా పేర్కొన్నారు. ఇదే క్రమంలో పూర్వపు కార్యదర్శి శ్రీను 2021-2022 సంవత్సర కాలంలో సుమారు రూ.10.23 లక్షల పంచాయతీ నిధులు, మరో రూ.43 వేలు పన్నుల రూపంలో వసూలు చేసిన నగదు మొత్తం పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. మరోపక్క సర్పంచ్ వీది నవ్య సైతం 2021-2022లో రూ.12.95 లక్షలు, 2022-2023లో 1.44 లక్షల పంచాయతీ నిధులను పంచాయతీ ఖాతా నుంచి నేరుగా ఆమె వ్యక్తిగత ఖాతాకు మళ్లించారని పేర్కొన్నారు. సర్పంచ్, కార్యదర్శులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, నగదు మళ్లింపుపై సమర్పించిన ఆధారాలు తప్పులతడకగా ఉన్నాయని వివరించారు. ఈ నివేదిక ఆధారంగా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఓ ప్రస్తుతం కార్యదర్శులకు నోటీసులు జారీ చేశారు.

క్లుప్తంగా

యువత లయనిజంలోకి రావాలి



సీనియర్ లయన్స్ సభ్యులను సత్కరిస్తున్న డైమండ్స్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): యువతరం లయనిజంలోకి రావాలని లయన్స్ జిల్లా కో ఆర్డినేటర్ గౌరవ సలహాదారులు పదం కుమార్ గుప్తా అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యంలో గురువారం మెంబర్ షిప్ డ్రైవ్ జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొప్పిశెట్టి రమణయ్య, జోన్ చైర్మన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, రీజియన్ చైర్‌పర్సన్ మదన్ మోహన్ అగర్వాల్, మునగాల జితేంద్ర, సత్యదేవ్, వన్నెం రెడ్డి రాము, చెన్నారెడ్డి సతీష్, కాశీ విశ్వనాధరాజు, యాలమాటి నారాయణ పాల్గొన్నారు. పలువురు సీనియర్ లయన్స్‌ను సత్కరించారు.

రైతులకు చాప్ కట్టర్లు అందజేత



నీలాద్రిపురం గ్రామంలో రైతులకు చాప్ కట్టర్లు అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నీలాద్రిపురం గ్రామానికి చెందిన రైతులకు చాప్ కట్టర్లను గురువారం జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పాడి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహకాలను అందజేస్తుందని, వాటిని వినియోగించుకుని పాడిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టా సత్యనారాయణ, సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, ఉప సర్పంచ్ మేణ్ణి రామారావు, వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు నూనె రాధ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం తీరు అప్రజాస్వామికం



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న ఐద్వా మహిళలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): మహిళలకు భద్రత కల్పించాలని, మహిళా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో గురువారం జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ గోదావరి జిల్లా సభ్యులు పాల్గొన్నట్లు జిల్లా కార్యదర్శి పి.పూర్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడులు పెరిగాయని రానున్న కాలంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించి, బుద్ధి చెప్పాలని కోరారు. మహిళా అనుకూల చట్టాలను ఎత్తి వేయడానికి కేంద్రం ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఢిల్లీ వెళ్లిన వారిలో జిల్లా అధ్యక్షురాలు కేత పద్మజ, బంకురు యశోద, మహమ్మద్ సరోజినీ, ఎస్.జయప్రభ, జయ, ప్రశాంతి, బాసిన శ్యామల, మీసాల పావని తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని హౌసింగ్‌బోర్డు 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ మెయిన్ రోడ్డు ఫీడర్ మరమ్మతులు నిమిత్తం ఈ నెల 6వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వరరావు వెల్లడించారు. వన్ టౌన్‌లోని మెయిన్ రోడ్డు, తాలూకా ఆఫీస్ సెంటర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చర్చి ప్రారంభం

పెంటపాడు: మండలంలోని తూర్పు ఎస్సీపేట జంగాల కాలనీలో ప్రవచన దేవునిసంఘ నూతన దేవాలయాన్ని గురువారం ప్రారంభించారు. సంఘ కాపరి ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్చిని సంఘ ఉన్నతాధికార సేవకులు బిషప్ జి. అబెద్నగో(రాజమండ్రి), బిషప్ వినుతికుమార్(దువ్వ)లు ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం 3 వేల మంది చర్చి భక్తులకు చర్చిసంఘ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. పలు ప్రాంతాలకు చెందిన దైవసేవకులు పాల్గొన్నారు.

ఉచిత ధ్యాన శిక్షణ

వీరవాసరం: స్థానిక తోటవీధిలోని రామాలయం ఆవరణలో గురువారం వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యాన ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తణుకుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ జి.సుధాకర్ జ్ఞాన బోధ చేశారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కేవీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే వైద్య సేవలు



తాడేపల్లిగూడెం రూరల్: చినతాడేపల్లి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు



తాడేపల్లిగూడెం రూరల్: శిబిరంలో రోగుల రిజిస్ట్రేషన్, వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

తాడేపల్లిగూడెం రూరల్: పేదలు వైద్యం అందక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని చినతాడేపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెడ్పీటీసీ ఆంజనేయులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉన్నత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వేల రూపాయలు ఖర్చు చేసినా అందని వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తుందన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. ఉప సర్పంచ్ చిట్టూరి కాశీవిశ్వనాథం, మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్ మాట్లాడుతూ నాడు వైఎస్సార్ పేదల ఆరోగ్యంపై దృష్టి సారించి, ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారన్నారు. ఆయన బాటలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అనంతరం 970మందికి బీపీ, సుగర్, 390మందికి ఇతర వ్యాధులకు వైద్యులు శ్రీహర్ష, సింధూ, ఇ.శ్వేతశ్రీ, ఆర్.స్నేహిత, పి.కాంచనప్రియలు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీటీసీ దూలపల్లి సత్తియ్య, ధర్మరాజు, సచివాలయ కార్యదర్శి బిరుదుకోట రమేష్, ఈవో టి.రవిచంద్ర, ఎంఎల్‌హెచ్‌పీ దివ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్తేరురాణి, ఏఎన్ఎం పద్మ, ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

పెంటపాడు: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతోందని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం కె. పెంటపాడు జెడ్పీస్కూల్‌లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పేదలకు ఉచిత వైద్యసేవలు అందజేస్తున్న జగనన్నను ప్రజలు తప్పక ఆదరించాలన్నారు. ప్రజలకు ప్రధానంగా విద్య, వైద్యం సక్రమంగా అందితే ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న సీఎం ఆలోచన హర్షదాయకమన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ వేలరూపాయల ఖర్చుతో అందలేని వైద్యం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా అందుతుందన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో పేదలకు వైద్యం అందిస్తున్న వైద్యాధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండుమోగుల సాంబయ్య, గ్రామ సర్పంచ్ పీతల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు పాట్ల ఏడుకొండలు, పార్టీ నాయకులు బొమ్మినాయుడు, మండల కోఆప్షన్ సభ్యురాలు షేక్ మస్తాన్‌బీ, మిరియాల శేషు,బాస్కరరావు, డోకల రాము, ఉండ్రాజవరపు రాజు, జెడ్పీస్కూలు హెచ్ఎం, వైద్యాధికారి తోట రాజేష్, ముదునూరు వైద్యాధికారి డాక్టర్ పూజిత, ప్రత్యేక వైద్యులు విజయ్ సృజిత్ (ఆర్థో) షేక్ అస్మితా ఉన్నిసా(గైనకాలజీ) తదితర వైద్యులు వచ్చిన రోగులకు పలు రకాల వైద్యపరీక్షలు చేశారు. నేత్రశిభిరంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఆర్. సత్యనారాయణ, ఎం. సాయిబాబా, ముదునూరు, పెంటపాడు పీహెచ్‌సీలకు చెందిన వైద్యసిబ్బంది, రజనీరత్నం, నాగమణి, జయప్రద, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలతో పాటు, ఎంపీడీవో సీహెచ్. బాలాజీ, గ్రామ కార్యదర్శి గాయత్రి, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

దువ్వలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

తణుకు టౌన్: పేద ప్రజల ఆరోగ్య సమస్యలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గొప్ప వరమని ఎంపీపీ రుద్ర ధనరాజు చెప్పారు. గురువారం తణుకు రూరల్ మండలం దువ్వ 3 సచివాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అడ్డాబాబు అధ్యక్షత వహించారు. ఈశిబిరంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సీహెచ్ వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో పోషకాహార పదార్థాల తయారీ, ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాగి జావను అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కే కిరణ్ కుమార్, గ్రామ కార్యదర్శి నరశింహమూర్తి, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పెంటపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి పొటెత్తిన ప్రజలు



తణుకు టౌన్: దువ్వలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన

అభివృద్ధిపై మంత్రి సమీక్ష

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని నీలాద్రిపురం గ్రామ అభివృద్ధిపై గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణతో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎమ్పీటీసీ మట్టా సత్యనారాయణ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. రూ.20లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపడుతున్నట్టు మంత్రి కొట్టు వారికి తెలిపారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. నీలాద్రిపురం పంచాయతీ పరిధి నీలాద్రిపురం, కృష్ణాపురం గ్రామాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు గ్రామాల్లో వైసీపీకి కచ్చితమైన ఆధిక్యత సాధించాలన్నారు. వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ముప్పిడి సంపత్‌కుమార్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధ ఉన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



పౌష్టికాహార మాసోత్సవాల ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న ఎంపీపీ హైమావతి, తదితరులు

పెంటపాడు: పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం సాధ్యపడుతుందని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జీజీబీ విజయలక్ష్మి, దుర్గాభవానిల ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల ఎగ్జిబిషన్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన పోషణ కార్యక్రమాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, సర్పంచ్ పీతల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు పాట్ల ఏడుకొండలు, పార్టీ నాయకులు బొమ్మినాయుడు, వీరాబత్తుల, మిరియాల శేషు తదితరులు పాల్గొన్నారు.

అందరూ మూగ జీవాలను ప్రేమించాలి



రేలంగిలో పావని జంతు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి

ఇరగవరం: అందరూ మూగ జీవాలను ప్రేమించాలని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో పావని జంతు సంరక్షణ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన, జబ్బుపడిన జంతువులును చేరదీసి వాటికి వైద్యం అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, జంతు సంరక్షణ కేంద్రం నిర్వాహకురాలు దాట్ల పావని, సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, ఉప సర్పంచ్ పులుపు అక్కమాంబ, పార్టీ గ్రామ అధ్యక్షుడు పులుపు అనిల్, నాయకులు మైనం పాము, వడ్డే మార్కేండేయులు, పులుపు సునీల్, సొసైటీ అధ్యక్షుడు నడుంపల్లి శ్రీరామ రాజు, చేబ్రోలు పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలి

అత్తిలి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందజేసే పౌష్టికాహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా అత్తిలి మండలం పాలి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ప్రమోదకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చర్యలు



రాయకుదురులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. రాయకుదురులో గురువారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తక్షణం పరిష్కరించడానికి ప్రభుత్వం ముందు ఉంటుందని వివరించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రూ.6.80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన నూతన వీధిలైట్ల ప్రారంభం, రూ.13.5 లక్షల నిధులతో సీసీ రహదారి నిర్మాణానికి ప్రారంభోత్సవం, ఎస్సీ, బీసీ కాలనీలో రూ.10 లక్షల నిధులతో ఏర్పాటు చేస్తున్న రహదారి నిర్మాణానికి శంకుస్థాపన, రూ.4 లక్షలతో నిర్మించిన మానసా దేవి గుడివద్ద నిర్మించిన రహదారి ప్రారంభం, రూ.4.70 లక్షల నిధులతో జగన్నాధపురంలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గోలగాని సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గూడూరి ఓంకారం, పోలిశెట్టి సత్యనారాయణ, గెడ్డం భాస్కరరావు, పోలిశెట్టి శివన్నారాయణ, షేక్ సత్తార్ సాహెబ్, కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, కె.జ్యోతి, స్వామి నాయుడు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ వెలుగులు

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- మాధవరంలో గడపగడపకు మన ప్రభుత్వం



తాడేపల్లిగూడెం మండలం మాధవరం గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని మాధవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. రానున్నఎన్నికల్లో జగన్‌ను మళ్లీ సీఎం చేయాలని కోరారు. చంద్రబాబు మాయలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పానుకుమాటి శేషులత, ఎమ్పీటీసీలు కవులూరి సుబ్బలక్ష్మి, ప్రత్తి వీరభారతి, మార్లపూడి సుబ్బారావు, నార్ని రవికాంత నాగేశ్వరరావు (నాగులు), మట్టా సత్యనారాయణ, సర్పంచ్ ఎలిపే గాంధీ, సొసైటీ చైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకుమార్, జడ్డు హరిబాబు, చిక్కాల సత్యనారాయణ, గుమ్మళ్ల తాతారావు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతరావు కృష్ణారావు, విజయవాడ కనకదుర్గమ్మ బోర్డు సభ్యుడు చెన్నా జనార్దన్, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి చుక్కయ్య, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, డిప్యూటీ తహసీల్దార్ అనూరాధ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, పీఆర్ డీఈ వేణుగోపాల్, నాయకులు తారమట్ల శ్రీనివాస్, కవులూరి వెంకన్న, లక్కాకుల సూర్యారావు, ప్రత్తి రఘు, మద్దుకూరి మెహెర్‌ప్రసాద్, బొద్దాని శ్రీనివాస్, మేణ్ణి రామారావు, చిట్టూరి బాపన్న, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన శాలివాహన అభివృద్ధి సంస్థ చైర్మన్

భీమవరం (ప్రకాశంచౌక్): రాష్ట్ర శాలివాహన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎం.పురుషోత్తం, కమిటీ సభ్యులు గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్, కమిటీ సభ్యులు కలెక్టర్‌తో మాట్లాడుతూ శాలివాహన, కుమ్మరి సామాజిక వర్గాల ప్రజలు అన్ని అంశాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. పలు సమస్యలపై ఆమెకు వినతి పత్రం అందజేశారు. అర్హత ఉన్నా పలువురికి జగనన్న చేదోడు పథకం అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో శాలివాహన కమిటీ సభ్యులు బిరుదుకోట చింతన్న, పెనుగొండ లక్ష్మి, సకినేటిపల్లి ఉమామహేశ్వరరావు, యర్రవరపు రామకృష్ణ, పెనుగొండ లక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రజల సంపూర్ణ మద్దతు సీఎం జగన్‌కే

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు 99 శాతానికి పైగా అమలుచేసి సంపూర్ణ ప్రజా మద్దతు ను కలిగి ఉన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం ఏఎంసీ ప్రాంగణంలో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ భీమవరం మండలాధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు 600లకు పైగానే హామీలను ఇచ్చి వాటిలో ఏ ఒక్కటీ కూడా నెరవేర్చలేదని గుర్తుచేశారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రం తన పాదయాత్రలో ప్రజా సమస్యలను పూర్తిగా తెలుసుకుని వాటి శాశ్వత పరిష్కారానికి నవరత్న పథకాలను ప్రకటించి కరోనా సమయంలో సైతం ఆ హామీలను నెరవేర్చి ప్రజల్లో తిరిగి రాజకీయాల పట్ల, నాయకులు పట్ల విశ్వాసాన్ని పెంచారని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని, అయితే ఆయన చేసిన అవినీతి, అక్రమాలు పవన్ కళ్యాణ్‌కు కనిపించని ఆయన కళ్ళులేని కబోది అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అవినీతిని ప్రశ్నించాల్సిన పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు విప్పరని ప్రశ్నించారు. చంద్రబాబు జైల్లో ఉంటే ఆయనను పరామర్శించి బయటికి వచ్చి పొత్తులకోసం మాట్లాడటం పవన్‌కే చెల్లిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ విమర్శించారు. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో జరుగుతున్న వారాహీ యాత్ర అట్టర్ ఫ్లాప్ అయిందని వ్యాఖ్యానించారు. జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు, ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు, పార్టీ నాయకులు చినమిల్లి వెంకట్రాయుడు, కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, కొట్టి కుటుంబరావు, కోమటి రాంబాబు, తిరుమాని ధనుంజయ, కోళ్ల బాలకృష్ణ, పెనుమాల నర్సింహస్వామి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



తణుకు 23వ వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి, చిత్రంలో ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

తణుకు అర్బన్: సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో జనతా హాస్పిటల్ ప్రాంతంలో 23వ వార్డు ఇన్‌చార్జ్ డాక్టర్ దాట్ల సుందరరామరాజు ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని, వైఎస్సార్ జెండా స్తూపాన్ని మంత్రి కారుమూరి ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు పార్టీపట్ల విధేయతతో పనిచేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంతో క్రమశిక్షణతో కూడిన పార్టీ అని, నాయకులు, కార్యకర్తలు అందరూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. పార్టీని నమ్మి పార్టీకోసం అహర్నిశలూ కష్టపడిన వారికి పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని అన్నారు. రానున్న ఎన్నికలు ఎంతో కీలకమని పేదలు, పెత్తందార్లకు మధ్య జరిగే ఈ యుద్ధానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. టీడీపీ, జనసేన మరే ఇతర పార్టీలన్నీ కలసి వచ్చినా మీ ఇంట్లో మంచి జరిగితేను మాకు ఓటేయాల్సిందిగా జగనన్న నినాదాన్ని పార్టీ శ్రేణులు అనుసరించాలని కోరారు.

జనత హాస్పిటల్‌లో పలు విభాగాలు ప్రారంభం

వైఎస్సార్‌సీపీ వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు నిర్వహిస్తున్న జనత డెంటల్ హాస్పటల్‌లో గురువారం డెంటల్ ఇన్‌ప్లాంట్ విభాగం, సిరామిక్ సెంటర్, మందుల షాపు విభాగాలను మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, వేల్పూరు నాయకులు నున్న దుర్గాప్రసాద్, గంజి సతీష్, గోడి నాగబాబు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభించిన మంత్రి కారుమూరి

అత్తిలి: ప్రయాణికుల సౌకర్యార్థం దాత ముందుకువచ్చి బస్‌షెల్టర్ నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి శాఖా గ్రంథాలయం వద్ద గ్రామానికి చెందిన పోలినాటి సత్యనారాయణ(రంగా), పుణ్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు చంద్రరావు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్‌ను గురువారం మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తణుకు-భీమవరం మార్గంలో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు వేచి ఉండటానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. బస్‌షెల్టర్‌ను నిర్మించిన దాత పోలినాటి చంద్రరావును మంత్రి అభినందించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, సర్పంచ్‌గంటావి జీత నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సుంకరనాగేశ్వరరావు, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.